సాక్షి

అల్లూరి సీతారామరాజు జిల్లా

శనివారం । 23 । మార్చి । 2024



విస్తృత తనిఖీలు

ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. బాంబు స్క్వాడ్‌లను రంగంలోకి దింపారు. IIలో



హుండీ ఆదాయం లెక్కింపు

సీలేరు ప్రాంతంలోని ధారకొండ ధారాలమ్మ తల్లి హుండీ ఆదాయాన్ని ఆలయ ఈవో పర్యవేక్షణలో శుక్రవారం లెక్కించారు. IIలో

రంజాన్ వేళలు

పాడేరు, అరకు

ఇఫ్తార్ (శని)	సహర్ (ఆది)
6.13	4.45

రంపచోడవరం

ఇఫ్తార్	సహర్
6.11	4.44

న్యూస్‌రీల్

మాస్ కాపీయింగ్‌కు పాల్పడితే చర్యలు



వివరాలను పరిశీలిస్తున్న డీఈవో

గూడెంకొత్తవీధి: మాస్ కాపీయింగ్‌కు పాల్పడితే చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మాజీరావు హెచ్చరించారు. శుక్రవారం ఆయన స్థానిక హైస్కూల్‌లో పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. హాజరైన విద్యార్థుల సంఖ్యను తెలుసుకున్నారు. ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలని ఆయన విద్యార్థులకు సూచించారు. అనంతరం ఇద్దరు ఎంఈవోలతో సమావేశం నిర్వహించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని సూచించారు. మాస్ కాపీయింగ్ లేకుండా చూడాలని ఆయన ఆదేశించారు.

ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ



అవగాహన ర్యాలీలో పాల్గొన్న అరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి పీవో అభిషేక్ తదితరులు

అరకులోయ టౌన్: రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కును ప్రతి ఒక్క పౌరుడు వినియోగించుకోవాలని అరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఐటీడీఏ పీవో అభిషేక్ కోరారు. మండల కేంద్రంలో శుక్రవారం ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. వృద్ధులు, ట్రాన్స్‌జెండర్లు, దివ్యాంగులు ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. డిప్యూటీ కలెక్టర్ వీవీఎస్ శర్మ, తహసీల్దార్ సుధాకర్, జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి రహీం పాల్గొన్నారు.

డైట్‌లో ఎడ్యుకేషన్ మేళా



ప్రాజెక్టును పరిశీలిస్తున్న రంపచోడవరం ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే

రంపచోడవరం: స్థానిక డైట్ కళాశాలలో శుక్రవారం ఎడ్యుకేషన్ మేళా– 2024 నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన ప్రాజెక్టుల నమూనాలు రంపచోడవరం ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే పరిశీలించారు. డైట్ కళాశాల విద్యార్థులు తయారు చేసిన ఆహార పదార్థాల రుచి చూసి వారిని అభినందించారు. రంపచోడవరం, ముసురుమిల్లి గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలల విద్యార్థులు ప్రాజెక్టు నమూనాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీడీ అబ్బలోం, ప్రిన్సిపాల్ చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

కాకరపాడు కలప డిపో పరిశీలన



అటవీ సిబ్బందితో మాట్లాడుతున్న విజిలెన్స్ డీఎఫ్‌వో రవిశంకర్‌శర్మ

కొయ్యూరు: పరిమితికి మించి చింతాలమ్మ ఘాట్ రోడ్డులో చెట్లను నరికి తొలగించారన్న విమర్శల నేపథ్యంలో అటవీ శాఖ విజిలెన్స్ డీఎఫ్‌వో రవిశంకర్ శర్మ శుక్రవారం కాకరపాడు కలప డిపోను శుక్రవారం పరిశీలించారు. జాతీయ రహదారి 516ఈ విస్తరణలో భాగంగా ఘాట్‌లో రెండు కిలోమీటర్ల పొడవైన చెట్లను నరికారు. అయితే పెదవలస రేంజ్ నుంచే కాకుండా అవతల వైపున ఉన్న కృష్ణదేవిపేట రేంజ్ నుంచి కూడా చెట్లను నరికారన్న అభియోగంపై విచారణ చేశారు. డిపోలో కలపను, ఘాట్ రోడ్డులో చెట్లు నరికి తొలగించిన ప్రాంతాన్ని సమగ్రంగా పరిశీలించారు. ఇటుక బట్టీల వద్ద కలపను పరిశీలించిన ఆయన ఈ అంశాలపై అటవీశాఖ ఉన్నతాధికారులకు సమగ్ర నివేదిక అందజేస్తామన్నారు. పెదలవస రేంజర్ జగదీష్, ఎఫ్ఎస్‌వో సింహాద్రి, కృష్ణదేవిపేట రేంజ్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశాంతంగా.. పకడ్బందీగా..

- ఎన్నికల నిర్వహణ లక్ష్యం
- పోలింగ్ శాతం పెంపునకు అవగాహన కార్యక్రమాలు
- జిల్లావ్యాప్తంగా 1021 కేంద్రాల్లో పూర్తిస్థాయి వసతులు
- ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయ సునీత



సాక్షి ఇంటర్వ్యూ

సాక్షి, పాడేరు: భౌగోళికంగా అతి పెద్ద జిల్లా.. పూర్తిగా అటవీ ప్రాంతం.. మావోయిస్టుల ప్రభావం.. ఇలా క్లిష్టమైన పరిస్థితుల్లో సార్వత్రిక ఎన్నికలను ప్రశాంతంగా.. పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.విజయసునీత చర్యలు తీసుకుంటున్నారు. ఇటీవల కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆమె జిల్లావ్యాప్తంగా విస్తృతంగా పర్యటించి అవగాహన పొందారు. గతంలో పలు ఎన్నికల్లో రిటర్నింగ్ అధికారిగా, ఎన్నికల పరిశీలకులుగా పనిచేసిన అనుభవంతో సార్వత్రిక ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు ఆమె కార్యాచరణ రూపొందించారు. ఈ సందర్భంగా ఆమె సాక్షితో మాట్లాడారు. ఆవివరాలు..

కొత్త ఓటర్ల నమోదుకు దరఖాస్తుల స్వీకరణ

జిల్లాలో పాడేరు, రంపచోడవరం, అరకులోయ నియోజకవర్గాల్లో 1021 పోలింగ్ కేంద్రాల్లో అరకు పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. వచ్చే నెల 16వ తేదీ వరకు కొత్త ఓటర్ల నమోదుకు భారత ఎన్నికల సంఘం అనుమతి ఇవ్వడంతో కొత్త ఓటర్ల నమోదుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు.

సమస్యాత్మక కేంద్రాలపై నివేదిక

జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామని, పోలీసుశాఖతో కలిసి ఎన్నికల కమిషన్‌కు నివేదిక పంపామని కలెక్టర్ పేర్కొన్నారు. ఆయా పోలింగ్ కేంద్రాలలో అదనపు భద్రత చర్యలతో పాటు కొన్ని కేంద్రాల మార్పులు, చేర్పులకు సంబంధించి ఎన్నికల కమిషన్ నుంచి ఆదేశాలు రావాల్సి ఉందన్నారు. గతంలోకన్నా జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పోలింగ్‌శాతం పెంచేందుకు కృషి చేస్తున్నామన్నారు.

పాడేరుపై ప్రత్యేక దృష్టి

2019 ఎన్నికలలో పాడేరు అసెంబ్లీకి సంబంధించి తక్కువగా (62 శాతం) నమోదు కావడంతో ఈ దఫా పోలింగ్ శాతం పెంపునకు ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారన్నారు. అన్ని ప్రధాన జంక్షన్లు, పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంల ద్వారా ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తున్నట్టు ఆమె పేర్కొన్నారు.

16 నుంచి ఎన్నికల ప్రక్రియ

వచ్చేనెల 16వతేదీ నుంచి సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ ప్రారంభమవుతుందని, 18వతేదీ నుంచి నామినేషన్లు స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. మూడు నియోజకవర్గాల పరిధిలోని 1,021 పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు పనులు చురుగ్గా జరుగుతున్నాయన్నారు. జిల్లా వ్యాప్తంగా 176మంది సెక్టార్ అధికారులను నియమించినట్టు చెప్పారు.

నియమావళి కచ్చితంగా అమలు

జిల్లాలోని ఎన్నికల నియమావళిని కచ్చితంగా అమలుజేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే అన్ని రాజకీయ పార్టీలకు పలు మార్లు సమావేశాలు నిర్వహించి ఎన్నికల నిబంధనలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. పాడేరు కలెక్టరేట్‌లో కమాండ్ కంట్రోలు సెంటర్ ఏర్పాటు చేసి ఎనిమిది కీలక విభాగాల్లో సమర్థులైన అధికారులను నోడల్ అధికారులు, సహాయకులుగా నియమించినట్టు చెప్పారు. వీరంతా 24గంటల పాటు విధుల్లో ఉంటారన్నారు. అన్ని అనుమతులకు సంబంధించిన సువిధ యాప్‌పై విస్తృత ప్రచారం చేశామన్నారు.

ఎన్నికల కమిషన్ దృష్టికి ఫిర్యాదులు..

సీ–విజన్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదులను ఎన్నికల కమిషన్‌కు నివేదించామని చెప్పారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడంతో పాటు ఎన్నికల నియమావళి పాటించడంలోను అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు సహకరించాలని కోరారు. ఎక్కడైనా ఇబ్బందులు ఇబ్బందులు ఎదురైతే సంబంధిత బాధ్యులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

పౌర సేవలో..

- ఎన్నికల ప్రక్రియలో కీలకంగా యాప్‌లు
- ఓటర్లకు సమస్త సమాచారం
- పారదర్శకంగా నిర్వహణకు దోహదం
- ఎన్నికల సంఘం సంస్కరణలతో ప్రజలకు చేకూరనున్న మేలు



కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీ–విజిల్ విభాగం యాప్‌లో ఫిర్యాదులను పరిశీలిస్తున్న నోడల్ అధికారి సాయి నవీన్

సాక్షి,పాడేరు: సార్వత్రిక ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించే లక్ష్యంగా ప్రజలను భాగస్వాములను చేస్తూ భారత ఎన్నికల సంఘం అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా అన్ని రాజకీయ పార్టీలు, ఓటర్లకు సమస్త సమాచారం అందించే లక్ష్యంగా యాప్‌లను అందుబాటులోకి తెచ్చింది. వీటిని ఓటర్లంతా ఓటర్లంతా డౌన్‌లోడ్ చేసుకుని సమస్త సమాచారం పొందవచ్చని ఎన్నికల సంఘం సూచిస్తోంది. స్మార్ట్ ఫోన్ వినియోగదారులంతా గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని ఇన్‌స్టాల్ చేసుకోవచ్చు.

ఓట్ ఫ్రం హోమ్‌కు యాప్

పోలింగ్ ప్రక్రియలో పాల్గొనలేని దివ్యాంగులకు ఓట్ ఫ్రం హోం–సాక్ష్యం యాప్ అందుబాటులో ఉంది. పోలింగ్‌కేంద్రాల పూర్తి సమాచారం అందుబాటులో ఉండే ఈ యాప్‌లో దివ్యాంగులు తమ వివరాలను నమోదు చేసుకోవాలి. దీని ద్వారా వారు ఓటు హక్కు వినియోగంతోపాటు ఫిర్యాదులు కూడా చేయవచ్చని అధికారులు పేర్కొంటున్నారు.

కీలకం కేవైసీ..



కేవైసీ యాప్ ఈ ఎన్నికలలో కీలకం కానుంది. పోటీలో ఉన్న రాజకీయ పార్టీల అభ్యర్థుల సమగ్ర సమాచారం ఈయాప్‌లో ఉంటుంది. నియోజకవర్గాల వారీగా పోటీ చేసే అభ్యర్థుల వివరాలు, వారి విద్యార్హత, వ్యక్తిగత సమాచారం, కేసులు, అభ్యర్థులపై ఆరోపణల వివరాలను ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చు.

అనుమతులకు సువిధ యాప్



ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థులతో పాటు రాజకీయ పార్టీలన్నీ ప్రతి అనుమతి నిమిత్తం ఈయాప్ ద్వారానే దరఖాస్తు చేసుకోవాలి. ఎన్నికల ప్రచారం, మైక్, సభలు, సమావేశాలు, రోడ్‌షో, వాహనాలు వినియోగం, ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు తదితర 26 అంశాలకు సువిధ యాప్ ద్వారానే ఎన్నికల యంత్రాంగం అనుమతి ఇస్తుంది. ఈ యాప్‌లో 48గంటలకు ముందు దరఖాస్తులు చేసుకోవాలి.

ఓటర్లకు 'హెల్ప్‌లైన్'



ప్రతి ఓటరు హెల్ప్‌లైన్ సేవలను సద్వినియోగం చేసుకునేలా యాప్‌ను ఎన్నికల కమిషన్ రూపొందించింది. ఎన్నికలకు సంబంధించిన అన్ని సేవలు అందుబాటులో ఉన్నాయి. కొత్త ఓటు నమోదుతో పాటు ఓటు సవరణ దరఖాస్తును ఈయాప్‌లో సమర్పించవచ్చు. ఓటరు స్లిప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడంతో పాటు ఓటర్ల జాబితా సమగ్ర సమాచారాన్ని తెలుసుకోవచ్చు. ఎన్నికల సమయంలో తోటి ఓటర్లకు సహాయపడే అవకాశాన్ని ఎన్నికల కమిషన్ కల్పించింది.

'సీ-విజిల్'తో నిఘా



ఎన్నికల ప్రవర్తన నియమావళిని కచ్చితంగా అమలుజేయడంతో పాటు ఉల్లంఘించే వారిపై పౌరులంతా నిర్భయంగా ఈ సీ–విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేసుకోవచ్చు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై క్షణాల్లో ఈయాప్ ద్వారా రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ఓటర్లు ఫిర్యాదు చేయవచ్చు. ఫొటోలు, వీడియోలు, ఇతర సమాచారాన్ని యాప్ ద్వారా ఎన్నికల కమిషన్‌కు పంపవచ్చు. సీ–విజిల్‌కు అందే ప్రతీ ఫిర్యాదును 100 నిమిషాల్లో ఎన్నికల సంఘం పరిష్కరిస్తుంది.

సామాన్యుడి సంక్షేమమే జగనన్న ధ్యేయం

- రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత ఉదయ్‌భాస్కర్
- వట్టిగెడ్డలో ఎన్నికల ప్రచారం ప్రారంభం



మాట్లాడుతున్న రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు



ఒట్టిగెడ్డలో ప్రజలతో మాట్లాడుతున్న రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

రాజవొమ్మంగి: సామాన్యుడి సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని రంపచోడవరం సిటింగ్ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ అభ్యర్థి నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత ఉదయ్‌భాస్కర్ అన్నారు. శుక్రవారం వారు మండలంలోని వట్టిగెడ్డ రామాలయం నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్సీ అనంత ఉదయ్‌భాస్కర్ శంఖం ఊది స్థానికులను ఉత్సాహపరిచారు. అంతకు ముందు వారిరువురు రామాలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడారు. గత ఎన్నికల్లో కూడా సెంట్‌మెంట్‌గా ఇదే గ్రామం నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభించామన్నారు. అప్పటిల్లో 40 వేల ఓట్ల మెజారిటీతో గెలిపించిన మీ అందరి ఆదరాభిమానాలు మరువలేనివన్నారు. ఈ సారి కూడా అంతకు మించి మెజారిటీతో గెలిపించాలని వారు అభ్యర్థించారు. మీ ఇంటి ఆడపడుచుగా ఈ ఐదేళ్ల మీమధ్యన ఉంటూ మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సంక్షేమ పాలన అందిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని ఈ ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఎన్నికల్లో రంపచోడవరం ఎమ్మెల్యే అభ్యర్థిగా తనతోపాటు అరకు ఎంపీ అభ్యర్థి తనూజరాణిని ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎర్రంపాడు, గింజర్తి, తంటికొండ, దూసరపాము, రాజవొమ్మంగి పరిసర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు శింగిరెడ్డి రామకృష్ణ, జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ రాజేశ్వరి, సర్పంచ్‌లు ఆగూరి శుభలక్ష్మి, గణలక్ష్మి, చీడి శివ, కొంగర మురళీకృష్ణ, దాసరి నాగేశ్వర్రావు, ఉప సర్పంచ్ పల్లి వెంకటరమణ, ఎంపీటీసీ నిర్మలాదేవి, కన్వీనర్ కన్నబాబు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

కుస్తీ పోటీల్లో 'కొయ్యూరు' ప్రతిభ

అండర్ 15, 20 విభాగాల్లో జాతీయ స్థాయి పోటీలకు 13 మంది ఎంపిక



అండర్ 15,20 విభాగాల్లో ప్రతిభ కనబరిచిన కొయ్యూరు కుస్తీ అకాడమి బాలబాలికలు

కొయ్యూరు: స్థానిక కుస్తీ ఆకాడమీకి చెందిన 13 మంది బాల బాలికలు ఈనెల 26 నుంచి 31 వరకు ఉత్తరప్రదేశ్ నొయిడాలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 20, 21తేదీల్లో చిత్తూరు జిల్లా డీఎస్ఏ క్రీడామైదానంలో నిర్వహించిన 10వ అంతర్ జిల్లా అండర్ 20 విభాగంలో స్థానిక కుస్తీ అకాడమి బాలబాలికలు ప్రతిభ కనబరిచారు. ఎనిమిది బంగారు పతకాలు, ఒక కాంస్య పతకం సాధించి ఓవరాల్ చాంపియన్ షిప్‌ను సొంతం చేసుకున్నారు. అండర్ 15 విభాగంలో ఐదు బంగారు పతకాలు సాధించి ఓవరాల్ చాంపియన్ షిప్ సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్ 20 విభాగంలో పి.బుజ్జిబాబు, వి.మహేష్, పి.రమేష్, ఎం.రమణబాబు, సీహెచ్ మహేష్, పి.నిర్మల, కె.కౌశ్య, కె. కమల, అండర్ 15 విభాగంలో జె.ధార వెంకట్, వి. శ్రీనుబాబు, జి.దుర్గ ప్రసాద్, జి.నాగలక్ష్మి, కె.తబిత ఎంపికయ్యారు. వీరంతా పీడీ అంబటి నూకరాజు ఆధ్వర్యంలో శిక్షణ పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడేరు ఐటీడీఏ పీవో పీవో అభిషేక్, డీడీ అందించిన సహకారం ఎంతో ఉపయోగపడిందన్నారు.

క్షయ రహిత జిల్లాయే లక్ష్యం

- కలెక్టర్ విజయ సునీత
- పాడేరులో వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ



క్షయవ్యాధి అవగాహన ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ విజయ సునీత

సాక్షి,పాడేరు: క్షయ వ్యాధి రహిత జిల్లా లక్ష్యంలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని కలెక్టర్ విజయ సునీత పిలుపునిచ్చారు. ఈనెల 24న ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సం పురస్కరించుకుని శుక్రవారం వైద్య ఆరోగ్యశాఖ అధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. దీనిలో భాగంగా స్థానిక పాతబస్టాండ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సెంటర్ వద్ద ర్యాలీని ఆమె జెండా ఊపి ప్రారంభించగా సినిమాహాల్ సెంటర్, ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డు మీదుగా స్థానిక ఐటీడీఏ కార్యాలయం వరకు సాగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షయవ్యాధిపై ప్రజలు అవగాహన పొందాలని సూచించారు. పొగాకు ఉత్పత్తుల వల్ల అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. వాటికి ప్రజలు దూరంగా ఉండాలని సూచించారు. రెండు వారాలకు మించి జ్వరం,తీవ్రమైన దగ్గు,బరువు తగ్గడం వంటి రుగ్మతలు ఉంటే వెంటనే ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యసేవలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ జమాల్‌బాషా, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విశ్వామిత్ర, వైద్య కళాశాల పల్మనాలజీ వైద్యురాలు ప్రియాంక దర్శిని, జిల్లా క్షయ వ్యాధి నివారణ వైద్యులు పూర్వజ, జిల్లా డీఎఫ్‌వో పాంగి శేషగిరి వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది, నర్సింగ్ విద్యార్థినులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు వీరే

పార్టీ కార్యవర్గాలను ప్రకటించిన కేంద్ర కార్యాలయం

సాక్షి,పాడేరు: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు అరకులోయ నియోజకవర్గంలోని ఆరు మండలాలకు వైఎస్సార్‌సీపీ అధ్యక్షులతో కార్యవర్గాన్ని పార్టీ కేంద్ర కార్యాలయం శుక్రవారం ప్రకటించింది.

అరకులోయ: పార్టీ మండల అధ్యక్షుడిగా లోకోయి లక్ష్మణరావు, ఉపాధ్యక్షులుగా శెట్టి రామారావు, జన్ని అర్జున్, ప్రధాన కార్యదర్శులుగా దురియా అప్పలస్వామి, పి.తిరుపతి, మొస్యా రంజిత్ కుమార్, కోశాధికారిగా శెట్టి సోమేశ్వరరావు, కార్యదర్శులుగా కె.సన్యాసి, శెట్టి గోపాల్, జల్లెడ గెన్నుబాబు, బి.రాజ్‌కుమార్, మరో 15మంది ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఉన్నారు.

డుంబ్రిగుడ: పార్టీ మండల అధ్యక్షుడిగా చిక్కుడు మల్లేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా అగతంబిడి గణపతి, శెట్టి జగ్గునాయుడు, ప్రధాన కార్యదర్శులుగా చటారి కృష్ణారావు, పాంగి నర్సింగరావు, బురిడి లీలారాణి, కార్యదర్శులుగా పరదాని మహత్‌మజ్జి నాయుడు, ముట్టం వినోద్‌కుమార్, కొర్రా మహదేవ్, వంతాల భబిత, బి.శాంతి, బాకా సింహాచలం , మరో 15మంది ఎగ్జిక్యూటివ్ మెంబర్లు నియమితులయ్యారు.


హుకుంపేట: పార్టీ మండల అధ్యక్షుడిగా గెమ్మెలి కొండబాబు, ఉపాధ్యక్షులుగా కంబిడి చిన్నబ్బాయి, సీదరి సాంబ, ప్రధాన కార్యదర్శులుగా కొప్పుల లక్ష్మయ్య, పరదాని భీమలింగేశ్వరరావు, దనసాని మురళీమోహన్, కోశాధికారిగా గద్దంగి సూరిబాబు, కార్యదర్శులుగా గొల్లురి సాల్మన్‌రాజు, తాంగుల పద్మారావు, గండేరు శ్రీను, కొండకించంగి కోటిబాబు, వరబోయిన రాజారావు, మరో 15మంది ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఉన్నారు.

పెదబయలు: పార్టీ మండల అధ్యక్షుడిగా వంతాల అనందరావు, ఉపాధ్యక్షులుగా పాంగి సింహాచలం, రూడ లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శులుగా కొర్రా కనకరాజు, పాంగి అప్పారావు, సీకరి సన్యాసిదొర, కార్యదర్శులుగా వంతాల అప్పారావు, వంతాల కమలాకర్, పాయిబ కృష్ణారావు, వంతాల చిన్నారావు, పండా సుబ్రహ్మణ్యం, కోశాధికారిగా గండేరు జీవన్‌కుమార్, మరో 15మంది ఎగ్జిక్యూటివ్ మెంబర్లు నియమితులయ్యారు.

అనంతగిరి: పార్టీ మండల అధ్యక్షుడిగా రేగబోయిన స్వామి, ఉపాధ్యక్షులుగా కొర్రా సూర్యనారాయణ, గుజ్జెలి మధుసూదన్, ప్రధాన కార్యదర్శులుగా భీమవరపు గంగులు, డోనేరు దానియల్, శెట్టి లక్ష్మణరావు, కార్యదర్శులుగా ఎస్.రాంబాబు, వంతాల లచ్చన్న, మజ్జి గంగన్న, సిరగం బీమల, కొటారి సత్యవతి, కోశాధికారిగా జల సింహాద్రి, మరో 15మంది ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా నియమితులయ్యారు.

ముంచంగిపుట్టు: పార్టీ మండల అధ్యక్షుడిగా పాంగి పద్మారావు, ఉపాధ్యక్షులుగా రొబ్బి విశ్వనాథం, నైకం సుందరరావు, ప్రధాన కార్యదర్శులుగా కె.జయదేవ్, కిముడు గాసీరామ్, కూడా మత్స్యలింగం, కార్యదర్శులుగా మజ్జి సుబ్బలక్ష్మి, మఠం జగన్నాథం, వంతెన్న రామకృష్ణ, జనం తిరుపతిరావు, గొర్రెల రాంప్రసాద్, కోశాధికారిగా గల్లెల అర్జున్, మరో 15మంది ఎగ్జిక్యూటివ్ మెంబర్లు నియమితులయ్యారు.

స్పెషల్ బ్రాంచి సీఐకు ఉత్తమ సేవా పురస్కారం



సీఐ హిమగిరి

పాడేరు : ఏటా ఉగాది సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అందించే పురస్కారానికి పాడేరు జిల్లా పోలీస్ శాఖ కార్యాలయంలో స్పెషల్ బ్రాంచి సీఐగా పనిచేస్తున్న ఎల్. హిమగిరి ఎంపికయ్యారు. ఆయన ఉగాది నాడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా పురస్కారం అందుకోనున్నారు. పురస్కారానికి ఎంపికైన ఆయనను ఎస్పీ తుహిన్ సిన్హా, పోలీసు అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

వ్యాన్ బోల్తా.. ఒకరి మృతి



కుడియా సమీపంలో బోల్తాపడిన వ్యాన్



గాయపడిన కూలీలు

- ఇద్దరికి తీవ్ర గాయాలు
- బ్రేక్ ఫెయిల్ కావడంతో ప్రమాదం

అనంతగిరి: మండలంలోని పెదకోట పంచాయతీ కుడియా సమీపంలో ధాన్యం లోడ్‌తో వెళుతున్న వ్యాన్ బ్రేక్ ఫెయిల్ కారణంగా బోల్తా పడింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా, ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. దేవరాపల్లి మండలానికి చెందిన ధాన్యం వ్యాపారి గంగరాజు వద్ద కాశీపురం గ్రామానికి చెందిన దాసరి లక్ష్మణ, కోటాన సూర్యనారాయణ, గొంప మంగునాయుడు కూలీలుగా పనిచేస్తున్నారు. వీరు శుక్రవారం ఉదయం ధాన్యం కొనుగోలు చేసేందుకు అనంతగిరి, హుకుంపేట మండలంలోని పెదకోట మీదుగా వ్యాన్‌లో వెళ్లారు. ధాన్యం కొనుగోలు చేసుకుని తిరిగి వస్తుండగా కుడియా సమీపానికి వచ్చేసరికి బ్రేక్ ఫెయిల్ కావడంతో వ్యాన్ అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో దాసరి లక్ష్మణ (55) ఘటన స్థలంలోనే మతిచెందాడు. కోటాన సూర్యనారాయణ, గొంప మంగునాయుడు తీవ్రంగా గాయపడ్డారు. డ్రైవర్ రవి స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. స్థానికులు సాయంతో క్షతగాత్రులను పినకోట పీహెచ్‌సీకి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం దేవరాపల్లి నుంచి మెరుగైన వైద్య సేవలు నిమిత్తం 108లో విశాఖ కేజీహెచ్‌కు తరలించారు.



మృతుడు లక్ష్మణ (ఫైల్)

కాశీపురంలో విషాదఛాయలు


వ్యాన్ బోల్తా ఘటనలో కూలీ దాసరి లక్ష్మణ మృతితో అతని స్వగ్రామం కాశీపురంలో విషాద ఛాయలు అలముకున్నాయి. మృతుడికి భార్య సీత, ముగ్గురు పిల్లలు ఉన్నారు. పెద్ద కుమార్తె ఉషా విశాఖపట్నంలోని పోలీసు కానిస్టేబుల్‌గా పనిచేస్తోంది. కుమారుడు బాలాజీ డిగ్రీ పూర్తిచేశాడు. చిన్నకుమార్తె వరలక్ష్మి వలంటీర్‌గా పనిచేస్తోంది. యజమాని లక్ష్మణ మృతితో వారంతా కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.



కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న మృతుడు లక్ష్మణ కుటుంబ సభ్యులు

ఘాట్‌లో లారీ బోల్తా.. క్లీనర్ దుర్మరణం

చింతపల్లి రూరల్ : లారీ అదుపు తప్పి లోయలో పడిన ఘటనలో వ్యక్తి మృతి చెందాడు. మండలంలోని లంబసింగి ఘాట్ తురుబాడగెడ్డ సమీపంలో గురువారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. ఒడిశాలోని చిత్రకొండలో సిమెంట్ లోడ్ దించి తిరుగు ప్రయాణంలో వస్తుండగా లారీకి బ్రేక్‌లు ఫెయిల్ అయ్యాయి. ఈ ఘటనలో ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటకు చెందిన రత్నరాజు (32) ఘటన స్థలంలో మృతి చెందాడు. అదే గ్రామానికి చెందిన డ్రైవర్ కె.కొండాలు స్వల్పగాయాలతో బయటపడ్డాడు. అతనిని వెంటనే స్థానికులు డౌనూరు పీహెచ్‌సీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ అరుణ్‌కిరణ్ తెలిపారు. లోయలోని మృతదేహాన్ని బయటకు తీసేందుకు చర్యలు చేపట్టామని ఆయన వివరించారు.



లంబసింగి ఘాట్‌లో లోయలోకి బోల్తాపడిన లారీ

క్లుప్తంగా

పరీక్ష కేంద్రంలో ఐటీడీఏ పీవో ఆకస్మిక తనిఖీ



బల్లుగూడలో పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఐటీడీఏ పీవో

అరకులోయటౌన్: మండలంలోని కొత్తబల్లుగూడ పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని శుక్రవారం ఐటీడీఏ పీవో అభిషేక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ, కేంద్రంలో మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. మాస్ కాపింగ్‌కు పాల్పకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.. పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలుచేయాలని, బయటవ్యక్తులు పాఠశాలలో ప్రవేశించకూడదని స్పష్టం చేశారు.

జెండా పోల్ తొలగిస్తుండగా వీఆర్‌ఏకు విద్యుత్ షాక్

ఎస్.రాయవరం: ఎన్నికల నియమావళి అమలులో భాగంగా వమ్మవరం గ్రామంలో ఓ రాజకీయ పార్టీ జెండాపోల్‌ను తొలగిస్తుండగా విద్యుత్‌షాక్‌కు గురై ఓ వీఆర్‌ఏ గాయపడ్డాడు. గ్రామంలో వీఆర్‌ఏగా విధులు నిర్వహిస్తున్న గోరింట్ల వీరదాసు శుక్రవారం జెండా పోల్‌ను తొలగిస్తుండగా పైన ఉన్న విద్యుత్ వైర్లు తగలడంతో షాక్ గురయ్యాడు. వెంటనే స్థానికులు ఆయనను నక్కపల్లి 30 పడకల ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ జయలక్ష్మి మాట్లాడుతూ తగిన జాగ్రత్తలు పాటిస్తూ రెవెన్యూ సిబ్బంది ఎన్నికల విధులు నిర్వహించాలని సూచించారు.



నాడు వంచన.. నేడు ఆసరా

- డ్వాక్రా సంఘాలను మోసం చేసిన చంద్రబాబు
- వాయిదాలు చెల్లించక అప్పులు పాలైన మహిళలు
- సీఎం జగన్ హయాంలో మహారాణుల్లా అతివలు
- వైఎస్సార్ ఆసరాతో బతుకులకు భరోసా
- మొత్తం నాలుగు విడతల్లో రుణమాఫీ చేసిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వం

సాక్షి, విశాఖపట్నం/అనంతగిరి: పొదుపు ఉద్యమం.. మహిళల్లో క్రమశిక్షణ, అంకితభావానికి నిదర్శనం. రూపాయి రూపాయి కూడబెట్టి దాన్ని పరపతిగా చూపి.. తీసుకున్న కొద్దిపాటి అప్పులతో చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థిక స్వావలంబన సాధించారు. తమ కాళ్ల మీద తాము నిలబడమే కాదు.. కుటుంబాలకు ఆసరాగా నిలిచారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఉవ్వెత్తున ఎగసిన పొదుపు ఉద్యమానికి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పావలా వడ్డీ పథకంతో ఊతమిచ్చారు. ప్రతి మహిళను లక్షాధికారి చేయాలని తపించారు. ఆ దిశగా కృషి చేశారు.

అంతటి గొప్ప చరిత్ర కలిగిన డ్వాక్రా ఉద్యమం చంద్రబాబు హయాంలో కునారిల్లిపోయింది. ఈ పరిస్థితికి కారణం 2014 ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చిన డ్వాక్రా రుణమాఫీ హామీయే. ఈ హామీ ఐదేళ్లలో ఎన్నో వేల కుటుంబాలను ఛిన్నాభిన్నం చేసింది. బాబు ఇచ్చిన హామీ పుణ్యమాని వాయిదాలు కట్టని పాపానికి డ్వాక్రా అక్కాచెల్లెమ్మలు కోర్టుల చుట్టూ తిరగాల్సిన దుస్థితి దాపురించింది. కానీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత.. అక్క చెల్లెమ్మలకు ఆసరాగా నిలిచారు. బాబు ఇచ్చిన హామీలను సైతం నెరవేర్చి.. మహిళల జీవితాల్లో వెలుగులు నింపారు.

చంద్రబాబు మాటలు నమ్మి సకాలంలో వాయిదాలు కట్టకపోవడంతో జిల్లాలో వేల సంఘాల సభ్యులు ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యారు. దీంతో 2018–19 నాటికి పూర్తిగా డిఫాల్ట్ లిస్ట్‌లో చేరిన సంఘాలు గ్రామీణ ప్రాంతాల్లో 150, అర్బన్ ప్రాంతాల్లో 125 వరకు ఉన్నాయి. వడ్డీ, చక్ర వడ్డీలు కలిపి ఏడు నుంచి పది లక్షల వరకు బకాయిలు పేరుకుపోయిన సంఘాలు గ్రామీణ ప్రాంతంలో 192, అర్బన్ ప్రాంతంలో సుమారు 300 వరకు ఉన్నాయి. ఈ సంఘాల్లోని పొదుపు సొమ్ములనే కాదు.. చివరకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున మంజూరైన పసుపు కుంకుమ సొమ్మును కూడా బ్యాంకులు తమ అప్పు ఖాతాలకు జమ చేసేశాయి. మిగిలిన బకాయిల కోసం పలు దఫాలు నోటీసులు ఇచ్చిన బ్యాంకులు కోర్టు ద్వారా కూడా నోటీసులు జారీ చేశాయి. దీంతో.. బాబు చేసిన మోసానికి తామేం పాపం చేశామంటూ పొదుపు సంఘాల్లోని మహిళలు గగ్గోలు పెట్టారు.

బాబు కుట్రతో.. వెలివేసిన పరిస్థితులు

బకాయిల కోసం కోర్టు ద్వారా నోటీసులిప్పించడమే కాదు.. ఆ కుటుంబాల్లోని పిల్లలకు ఎస్సీ, బీసీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయకుండా చంద్రబాబు ప్రభుత్వం కుట్ర పన్నింది. ఆదరణ పనిముట్లు సైతం ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టింది. హౌసింగ్ రుణాలు, చివరికి మరుగుదొడ్ల పేమెంట్స్ కూడా నిలిపేసింది. ఓ విధంగా చెప్పాలంటే ఆ కుటుంబాలను వెలివేసినట్టుగా చంద్రబాబు ప్రభుత్వం చేసింది.

'ఆసరా'తో సీఎం జగన్ భరోసా

ప్రజాసంకల్ప యాత్రలో అక్క చెల్లెమ్మల దుస్థితిని గమనించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. వారందరికీ 'ఆసరా'గా ఉంటానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీకి అనుగుణంగా 2019లో అధికారంలోకి వచ్చిన వెంటనే.. వైఎస్ ఆసరా పథకాన్ని ప్రారంభించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో స్వయం సహాయక బృందాలు చెల్లించాల్సిన బకాయిలను సైతం వైఎస్ జగన్ ప్రభుత్వం చెల్లించింది. వైఎస్సార్ సున్నా వడ్డీతో రుణాలు మంజూరు చేసి, వైఎస్సార్ చేయూత ద్వారా ఏడాదికి రూ.18,750 చొప్పున మంజూరు చేస్తూ వారి ఆర్థికాభివృద్ధికి బాసటగా నిలిచారు. అతివలను అడుగడుగునా బాబు వంచనకు గురి చేయగా.. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం ప్రతి అడుగు వారి ఆర్థికాభివృద్ధి కోసమే అన్నట్లుగా భరోసానిచ్చి, వారి జీవితాల్లో వెలుగులు నింపారు.

రుణమాఫీ జరిగిందిలా..

విశాఖ జిల్లాలో 2019 ఏప్రిల్ 11 నాటికి 4,305 ఎస్‌హెచ్‌జీలకు ఉన్న రూ.700 కోట్లకు పైగా రుణాలను నాలుగు విడతలుగా మాఫీ చేసింది.

అనకాపల్లి జిల్లాలో 2019 ఏప్రిల్ 11 నాటికి 31,892 ఎస్‌హెచ్‌జీలకు ఉన్న రూ.992.57 కోట్ల బకాయిలను నాలుగు దఫాలుగా చెల్లించింది.

అల్లూరి జిల్లాలో 2019 ఏప్రిల్ 11 నాటికి 39,743 సహాయక సంఘాలకు ఉన్న రూ.134.37 కోట్ల రుణాలను వైఎస్సార్ సీపీ ప్రభుత్వం నాలుగు దఫాలుగా జమ చేసింది.

ఈ ప్రభుత్వం వల్లే మా బతుకులకు ఆసరా



నా పేరు బండారు లక్ష్మి. మాది అనకాపల్లిలోని 82వ వార్డు నర్సింగరావుపేట. నా భర్త తాతారావుతో కలసి చోడవరం రహదారి ఉడ్‌పేట గవర్నమెంట్ స్కూల్ సమీపంలో కొబ్బరి బొండాలు, నూడుల్స్ దుకాణం ఏర్పాటు చేసుకున్నాం. రోజువారీ వడ్డీకి అప్పులు తెచ్చి చాలీచాలని రాబడితో కుటుంబాన్ని పోషించుకునే బతుకులు మావి. అలాంటి సమయంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. వైఎస్సార్ ఆసరా పథకంలో మా డ్వాక్రా గ్రూపు నగదు బ్యాంక్ ఖాతాలో జమ చేశారు. గత ప్రభుత్వంలో మా డ్వాక్రా గ్రూప్ రుణం రూ.4.40 లక్షలు ఉండేది. నాలుగు విడతల్లో విడతకు రూ.లక్షా 10 వేలు చొప్పున బ్యాంక్ ఖాతాల్లో జమ చేశారు. నాకు అందిన నగదుతో మా వ్యాపారాన్ని కొంత అభివృద్ధి చేసుకున్నాం. ఇపుడు వ్యాపారంలో ఖర్చులు పోగా రోజుకు రూ.వెయ్యి మిగులుతోంది. నా కూతురు పుణ్యవతికి పెళ్లి చేశాం. మారేడుపూడిలో ఇచ్చిన జగనన్న కాలనీ ఇంటి నిర్మాణం తుది దశకు చేరుకుంది. ప్రస్తుతం అద్దె ఇంట్లో ఉంటున్నాం. నిర్మాణ పనులు పూర్తయ్యాక జగనన్న కాలనీకి వెళ్లిపోతాం. మాలాంటి పేదల్ని ఆదుకునే జగన్‌బాబునే మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటాం.

ఆసరాతో ఎంతో మేలు జరిగింది



నా పేరు కోన అరుణ. కుటుంబంతో కలసి బోదువలసలో నివాసం ఉంటున్నాను. 2013 నుంచి శ్రీ చైతన్య స్వయం సహాయక సంఘంలో సభ్యురాలిగా కొనసాగుతున్నాను. ఈ ప్రభుత్వం రాకముందు గ్రూపులోని సభ్యులమంతా ఒక్కొక్కరం రూ.75 వేలు చొప్పున బ్యాంక్ నుంచి రుణం తీసుకున్నాం. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత తీసుకున్న రుణం మొత్తాన్ని వైఎస్సార్ ఆసరా ద్వారా మాఫీ చేసింది. రూ.18,750 చొప్పున నాలుగు విడతల్లో బ్యాంక్ ఖాతాల్లో జమ చేశారు. ప్రస్తుతం బేకరీ నిర్వహిస్తూ కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటున్నాను. నా భర్త శ్రీనుఆటో నడుపుతూ బేకరీ నిర్వహణలో సాయపడుతున్నారు. మా అబ్బాయికి అమ్మ ఒడి వచ్చింది. నా భర్తకు 10 వేలు చొప్పున వాహన మిత్ర అందుతోంది. మా అత్తకు వైఎస్సార్ చేయూత, మామయ్యకు రైతుభరోసా జమవుతోంది. సొంతింటి కలను కూడా ఈ ప్రభుత్వం నెరవేర్చింది. ఇంటి స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసి అందించడంతో పాటు గృహ నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. ఇంటి శ్లాబ్ పూర్తయింది. తుది దశకు పనులు చేరుకున్నాయి.

ఆర్థికంగా ఆసరా



అనంతగిరి మండలం దముకు గ్రామానికి చెందిన ఈమెపేరు షేక్ సైదాబి. ఈమె ఆసరా పథకంలో నాలుగు విడతల్లో రూ.52 వేలు ప్రభుత్వం నుంచి పొందింది. వీటితో ఇంటివద్దనే కిరాణా దుకాణం ఏర్పాటుచేసుంది. రోజుకు రూ.2 వేల వరకు వ్యాపారం జరుగుతోంది. భర్త అనారోగ్యంతో మృతి చెందింతే ఆసరా సాయం ఆదుకుంటందని సైదాబి ఎంతో సంతోషంతో తెలిపింది. జగనన్న చేసిన మేలుతో ఆర్థికంగా నిలబడ్డానని ఆమె పేర్కొంది.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



మృతుడు రవి (ఫైల్)

డుంబ్రిగుడ (అరకులోయ టౌన్) : డుంబ్రిగుడ మండలం అరకులోని సంతబయలు దుర్గ గుడి సమీపంలో అరకు నుండి పాడేరు వెళ్తున్న కమాండర్ జీపు (ఏపీ 39 వికె 0711) ఢీకొన్న ఘటనలో యువకుడు మృతి చెందిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు అందించిన వివరాల ప్రకారం.. అరకు గ్రా మానికి చెందిన ఎం. రవి (34) వ్యక్తిగత పని నిమిత్తం డుంబ్రిగుడ వెళ్లి, అనంతరం తిరిగి అరకు వైపు స్కూటీపై వస్తుండగా దుర్గ గుడి సమీపంలో జీపు ఢీకొని ఘటనా స్థలంలోనే మృత్యువాతపడ్డాడు. మృతుని కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకుని, కన్నీరు మున్నీ రుగా విలపించారు. జీపు నడుపుతున్న డి. పొల్లునాయుడిని అదు పులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు డుంబ్రిగుడ్ ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపారు.

హుండీ ఆదాయం లెక్కింపు

సీలేరు: ఉత్తరాంధ్ర భక్తుల ఆరాధ్య దైవం గిరిజనుల కుల దేవత ధారకొండ ధారాలమ్మ అమ్మవారి ఆలయ హుండీ ఆదాయాన్ని శుక్రవారం లెక్కించారు. ఆలయ ఈవో సాంబశివరావు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో మూడు నెలలకు సంబంధించి రూ.2.04 లక్షల ఆదాయం వచ్చింది. వచ్చేనెలలో జరగనున్న అమ్మవారి జాతరకు ఏర్పాట్లు పూర్తి చేశామని ఈవో తెలిపారు. లెక్కింపు కార్యక్రమంలో అధికారులు, అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విస్తృత తనిఖీలు



కుజభంగి-పెదబయలు మార్గంలో తనిఖీ చేస్తున్న బాంబు స్క్వాడ్‌లు

పెదబయలు: ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. దీనిలో భాగంగా స్థానిక పోలీసుస్టేషన్ పరిధిలోని కుజభంగి నుంచి పెదబయలు మార్గంలో రోడ్లు, కల్వర్టుల ప్రాంతాల్లో శుక్రవారం బాంబు స్క్వాడ్‌లు విస్తృత తనిఖీలు చేపట్టాయి. మావోయిస్టులు ఎటువంటి దుశ్చర్యలకు పాల్పడే అవకాశం లేకుండా ఉండేందుకు గాను ముందస్తు తనిఖీలు చేపట్టినట్టు ఎస్ఐ మనోజ్‌కుమార్ తెలిపారు. 24 గంటలు నిఘా ఏర్పాటుచేశామన్నారు. గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు ఎవరైనా సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు.



వై.రామవరం- అడ్డతీగల ప్రధాన రహదారిలో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

వై.రామవరం: మండలంలోని వై.రామవరం- అడ్డతీగల ప్రధాన రహదారిలో శుక్రవారం పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఎస్ఐ సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. వాహనాల రికార్డులు, డ్రైవింగ్ లైసెన్స్‌లు లేనివారిపై కేసులు నమోదు చేశారు. అపరిచితులు, అనుమానస్పదంగా సంచరించే వ్యక్తులపై నిఘా ఏర్పాటుచేశారు. అడిషినల్ ఎస్ఐ కె.రాంబాబు, సీఆర్‌పీఎఫ్ డి42 బెటాలియన్ పోలీసులు పాల్గొన్నారు.

రేపటి నుంచి తిరుకల్యాణ మహోత్సవాలు

- ముస్తాబైన వేంకటేశ్వరస్వామి ఆలయం
- 25న స్వామి వారి కళ్యాణం



వేంకటేశ్వరస్వామి ఆలయం

ఎటపాక: మండల పరిధిలోని వెంకటరెడ్డిపేట గ్రామంలో వేంచేసియున్న అలివేలు మంగ, పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి వారి తిరుకల్యాణ మహోత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నెల 25న స్వామి వారి కల్యాణం జరగనుంది. పురాతన ప్రాశస్త్యం ఉన్న ఈ ఆలయంలో కళ్యాణాన్ని అంగరంగ వైభోవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఏర్పాట్లు చేసింది. వెంకటరెడ్డిపేట గ్రామంలో జరిగే స్వామి వారి కల్యాణాన్ని వీక్షించేందుకు స్థానికులతో పాటు తెలంగాణ నుంచి కూడా భక్తులు భారీగా భక్తులు తరలివస్తారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ఆలయ కమిటీ భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు. ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 24న ఆదివారం స్వామి వారి కల్యాణ ఉత్సవానికి అంకురార్పణ జరుగుతుంది. అదే రోజు ఉదయం అగ్ని ప్రతిష్టాపన, ధ్వజారోహణంతో పాటు మధ్యాహ్నం స్వామి వారిని పెండ్లి కుమారుని చేయటం, రాత్రికి దేవతాహ్వానం, భేరి పూజ, బలిహరణం, ఎదుర్కోలు కార్యక్రమాలు ఉంటాయి. 25న సోమవారం స్వామి వారికి అభిషేకం, హోమం నిర్వహించిన అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుంచి 2గంటల వరకు వెంకటేశ్వరస్వామి తిరుకల్యాణ మహోత్సవాన్ని భద్రాద్రి ఆలయ అర్చకులచే నిర్వహించనున్నారు. 26న స్వామివారికి పూర్ణాహుతి, అవభృదం, చక్రతీర్థంతో వెంకటేశ్వర తిరు కల్యాణ మహోత్సవాలకు ముగింపు పలకనున్నారు.

విద్యార్థిని దీపికకు అభినందనలు



విద్యార్థిని దీపికకు ట్యాబ్, స్టడీ మెటీరియల్, బ్యాగ్ అందజేస్తున్న సర్పంచ్ భాగ్యవతి, నేతలు

ముంచంగిపుట్టు: రాష్ట్ర స్థాయిలో ఇంగ్లిష్ సామర్థ్యంలో ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థిని దీపిక ప్రతిభను చూసి దాసోహం అయ్యానని జర్రెల పంచాయతీ సర్పంచ్ నాయకం భాగ్యవతి అన్నారు. మండలంలో గల కుమడ పంచాయతీ చీపురుగొంది ఎంపీపీఎస్ పాఠశాలను సర్పంచ్ భాగ్యవతి, వైఎస్సార్‌సీపీ నేతలు సురేష్, తిరుపతి తదితరులు శుక్రవారం సందర్శించారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చిన ఈ పాఠశాల విద్యార్థిని దీపిక, ఉపాధ్యాయుడు హనుమంతరావులను వారు అభినందించారు. ఈ సందర్భంగా దీపికకు ట్యాబ్, స్కూల్ బ్యాగ్, స్టడీ మెటీరియలు అందించారు. దీంతో పాటు 19 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయుడు హనుమంతరావును అభినందించారు. పూర్ణారావు, పూర్ణమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

అనకాపల్లి: పట్టణంలోని తోటాడ జంక్షన్ సమీపంలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముప్పిడి ఉమామహేశ్వరరావు(23) అనే యువకుడు మృతి చెందినట్టు ట్రాఫిక్ ఎస్ఐ సీహెచ్.నర్సింగరావు చెప్పారు. అనకాపల్లి నుంచి మునగపాక మండలం తిమ్మరాజుపేటకు బైక్‌పై వెళ్తూ జాతీయ రహదారిపై డివైడర్‌ను ఢీకొని మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ చెప్పారు.

మత్స్యకారులపై మమకారం!

- ఆ వర్గానికి వైఎస్సార్‌సీపీ సముచిత స్థానం
- 'వాసుపల్లి'కి విశాఖ దక్షిణ కేటాయింపు
- కోలా గురువులుకు ఇప్పటికే కీలక పదవులు
- విజయ్ చందర్‌కు మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ గిరీ
- తెలుగుదేశం, జనసేనలు మొండి చెయ్యి
- మండిపడుతున్న మత్స్యకారులు




సాక్షి, విశాఖపట్నం : ఇన్నాళ్లు తెలుగుదేశం పార్టీ మత్స్యకారుల ఓట్లకు 'గాలం' వేసి లబ్ధి పొందడమే తప్ప వారికి తగిన గుర్తింపునివ్వడం గాని, వారి సంక్షేమానికి పాటు పడిన పరిస్థితి గాని లేదు. రాజకీయంగానూ వీరికి కీలక పదవుల్లో ప్రాధాన్యతనిచ్చిన పాపాన పోలేదు. ఎన్నికల్లో కరివేపాకుల్లో వారిని వినియోగించుకుని ఆనక 'తెడ్డు' చూపించడం ఆ పార్టీకి ఆనవాయితీగా వస్తోంది. అయితే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మాత్రం అందుకు విరుద్ధమైన పరిస్థితి ఉంది. జిల్లాలో మునుపెన్నడూ లేనివిధంగా వైఎస్సార్‌సీపీలో మత్స్యకారులకు పెద్ద పీట వేస్తోంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మత్స్యకారులకు కీలక పదవులు ఇస్తూ వారి పట్ల తన కున్న చిత్తశుద్ధిని చాటుకుంటున్నారు. పార్టీ పదవులే కాదు.. ప్రజా ప్రతినిధులుగా గెలుపొందేందుకు అవకాశాలు కల్పిస్తున్నారు. వారు రాజకీయాల్లోనూ రాణించేందుకు దోహదపడుతున్నారు. విశాఖ జిల్లా విషయానికొస్తే.. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో విశాఖ దక్షిణ నియోజకవర్గం అభ్యర్థిగా మత్స్యకార సామాజికవర్గానికి చెందిన వాసుపల్లి గణేష్‌కుమార్‌ను ప్రకటించారు. ఈ జిల్లాలో తెలుగుదేశం పార్టీలో ఒక్క నియోజకవర్గం నుంచి కూడా మత్స్యకారునికి పోటీ చేసే అవకాశం ఇవ్వకపోవడం విశేషం. అలాగే మత్స్యకార కార్పొరేషన్ ఏర్పాటు చేసి తొలుత కోలా గురువులను చైర్మన్‌ను చేశారు. అనంతరం గురువులకు ప్రతిష్టాత్మక వైఎస్సార్‌సీపీ విశాఖ జిల్లా అధ్యక్షునిగానూ, డీసీసీబీ చైర్మన్‌గానూ ఛాన్స్ ఇచ్చారు. గురువుల స్థానంలో పేర్ల విజయ చందర్‌ను మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించారు.

ప్రతిపక్షాలపై గంగపుత్రుల ఆగ్రహం

తమకు వైఎస్సార్‌సీపీ, టీడీపీ, జనసేనల్లో ఎవరు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారన్న దానిపై మత్స్యకారుల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. మత్స్యకారుల జనాభా అధికంగా ఉన్న విశాఖ జిల్లాలో ఒక్కరంటే ఒక్కరికీ టీడీపీ, జనసేన పార్టీలు టిక్కెట్లు కేటాయించకపోవడంపై వారు మండిపడుతున్నారు. ఇన్నాళ్లూ తమ ఓట్లు వేయించుకుని ఈ ఎన్నికల్లో తమను పక్కన పెట్టేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీ, టీడీపీ ప్రభుత్వాల హయాంలో తమకు ఎవరు ఎక్కువ గుర్తింపు ఇచ్చారో వీరు బేరీజు వేసుకుంటున్నారు. వైఎస్సార్‌సీపీ రాజకీయంగాను సముచిత స్థానం ఇచ్చి గౌరవిస్తోందని పేర్కొంటున్నారు.

టీడీపీలో గుర్తింపేది?



టీడీపీ అధినేత చంద్రబాబు మత్స్యకారులను ఓటు బ్యాంకుగానే చూస్తారు. ఎన్నికల్లో మత్స్యకారులను మభ్యపెట్టి ఓట్లు వేయించుకునే వారు తప్ప ఏనాడూ తగిన ప్రాధాన్యత ఇవ్వలేదు. గుర్తింపు ఇవ్వలేదు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక మత్స్యకారుల స్థితిగతులనే మార్చేశారు. రాజకీయంగానూ పెద్ద పీట వేస్తున్నారు. మత్స్యకార కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ద్వారా మంచి గుర్తింపునిచ్చారు. విశాఖ దక్షిణ నియోజకవర్గం టికెట్టు వాసుపల్లి గణేష్‌కుమార్‌కు కేటాయించారు. టీడీపీ, జనసేనలు మాత్రం జిల్లాలో ఎక్కడా మత్స్యకారులకు సీటివ్వలేదు. ప్రస్తుత ఎన్నికల్లో మత్స్యకారులు కూటమి పార్టీలకు తగిన బుద్ధి చెబుతారు.

– పేర్ల విజయచందర్, చైర్మన్, మత్స్యకార కార్పొరేషన్